VISALAANDHRA, VIJAYAWADA Phone 376

Regd No. H/203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 304 | విజయవాడ 7-2-1966 సోమవారం | 4 పేజీలు 10 పై

విశాలాంధ్ర
చందావివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

నాలుగో ప్రణాళికా కాలంలో బ్లాకుస్థాయి గ్రంథాలయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

నాలుగో ప్రణాళికా కాలంలో బ్లాకు స్థాయిలో 2500 నూతన గ్రంథాలయాలు స్థాపించబడాలని పబ్లిక్ గ్రంథాలయాల వర్కింగ్ గ్రూపు నిర్ణయించింది.

అఖిలభారతపోస్టల్ ఉద్యోగులమహాసభవిజయవాడలోప్రారంభం

కేరళ నూతన గవర్నర్ సాహెబ్ ప్రమాణ స్వీకారం

తిరువనంతపురం, ఫిబ్రవరి 6

కేరళ నూతన గవర్నరు శ్రీ భగవాన్ సాహ్ నేడిక్కడ ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారం ఉత్సవం సాయంత్రం 6½ గంటలకు జరిగింది.

ఈరోజు మధ్యాహ్నం ఆయన ఢిల్లీనుండి తిరువనంతపురం చేరుకున్నారు.

విమానాశ్రయంలో తిరువనంతపురం మేయరు, గవర్నరు పరివారాదులు శ్రీయుతులు రామవారి, ప్రసాద్, రాష్ట్రప్రభుత్వప్రధాన కార్యదర్శి యన్. యస్. పట్టాయక్ ప్రభృతులు ఆయనకు స్వాగతమిచ్చారు.

కేరళ గవర్నర్ పదవీబాధ్యతలను నిర్వహించే కాలంలో, కేరళ రాష్ట్రానికి ప్రజలకుచేయగలమేరకు శక్తివంచనలేకుండా సేవచేయడానికి యిచ్ఛిస్తానని విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

కేరళ ప్రజలు ఆకలితోనూ కోపంతోనూ ఉన్నారన్న సంగతిని ఒక విలేకరి శ్రీ సాహెబ్ దృష్టికి తేగా, "అలాగైతే నీళ్ళు గలంగనని నేను విశ్వసిస్తున్నాను" అని నూతన గవర్నర్ అన్నారు.

నియ్యాం రేవన్‌లో పెట్టిన కోతను వెంటనే తగ్గు చేసేదీ, లేదీ చెప్పలేనని ఒక ప్రశ్నకు జవాబుగా అన్నారు.

గవర్నర్‌గా తన నియామకం ఆకస్మికంగా జరిగిందని చెప్పారు.

కేరళనుంచి ప్రకృతిశోభగల రాష్ట్రమేగాక ఆ రాష్ట్ర ప్రజలు విద్యావంతులు, శక్తి సంపన్నులు అని కొందరు తనను అభినందించితే, మరికొందరు 'ఆ రాష్ట్రం పనుస్యలకు నిలయమే' అని అన్నారని చెప్పారు.

ఏమైనా దేశంలో ప్రతిరాష్ట్రానికీ ఏవో కొన్ని సమస్యలు లేకుండా లేవు అని అన్నారు.

కేరళలో ఆహారపరిస్థితి తీవ్రంగా వున్నదని కేంద్ర మంత్రి

ఎర్నాకుళం, ఫిబ్రవరి 6

రాష్ట్రంలో ఆహార పరిస్థితి ఎంత తీవ్రంగా వుందీ, తన పదిరోజుల కేరళ పర్యటనలో తెలుసుకున్నానని, వెంటనే రేవన్ కోటా పెంచాలని ప్రతిపోటా వినిపించుకుందని, కేంద్ర ఆహారశాఖ పైట్ మంత్రి పన్నూ పిల్ల గోవిందమీనన్ అన్నారు.

ఎంత త్వరగా ఆహారధాన్యాలను, రాష్ట్రంలోకి పంపితే అంత మంచిదని అన్నారు.

రాష్ట్రంలో ధాన్యం లెవీ, పేకరణ పద్ధతి వల్ల రైతాంగం అసమ్మతిని వ్యక్తంచేస్తున్నారని, అటు రైతులకు, ఇటు వినిమయదార్లకు ఇబ్బంది కల్గించని విధంగా పేకరణ, పంపిణీ విధానం ఉండేట్లు చూడాలని చెప్పాడు.

కేంద్రంలో ఎండే ధాన్యం రాష్ట్రావసరాలను బట్టి మేరకే తీర్చగలనని అన్నారు.

జనసంఘ్ విమర్శ

దూరదృష్టి లేమివల్ల కేరళ ప్రజలకు తగినంతగా ఆహారాన్ని సమకూర్చటంలో కేంద్ర ప్రభుత్వం దారుణంగా విఫలమయిందని, కేరళరాష్ట్ర జనసంఘ్ కార్యవర్గం నేడొక తీర్మానంలో విమర్శించింది.

తిరువనంతపురంలో నిషేధాజ్ఞల రద్దు

తిరువనంతపురం, ఫిబ్రవరి 6

జనవరి 31 నుండి తిరువనంతపురం పట్టణంలోనూ, చుట్టుపట్ల ప్రదర్శనలు, సభలపై విధించిన నిషేధాజ్ఞలను నేడు రద్దు చేస్తారు.

సుబేదార్ రాజుకు భీమవరంలో ఘనస్వాగతం

భీమవరం, ఫిబ్రవరి 6

భారత-పాక్ పోరాట సమయంలో అమృతసర్‌కి వచ్చిన 13 విమానాలను నేలకూల్చిన సుబేదార్ రాజు నేటి ఉదయం 10 గంటలకు భీమవరం వచ్చారు.

భీమవరంమున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, పురప్రముఖులు ఆయనకు ఘనస్వాగతమిచ్చారు. పూలమాలలతో ముంచెత్తారు.

శ్రీ రాజు మునిపల్లి, భార్య ఏర్పాటు. ఆయన కొడుకునిచ్చి ఆ స్థాయంతో స్వాగతమిచ్చారు.

ఈ సందర్భంలో సుబేదార్ రాజు ప్రజల సుడ్డేశంలో కొంచెంసేపు మాట్లాడారు.

పట్టణ పౌరక సంఘం పక్షాన కూడాఆయన మాట్లాడారు. తర్వాత శ్రీ రాజు తన స్వగ్రామమైన మహాదేవపట్నం బయలుదేరి వెళ్ళారు.

దేశ మంతటినుండి 1400 మందికి పైగా ప్రతినిధుల రాక

విజయవాడ, ఫిబ్రవరి 6

అఖిలభారత తపాలా (మూడవశ్రేణి) ఉద్యోగుల 9 వ వార్షిక మహాసభ ఈ రోజు యిక్కడ అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో స్థానిక పీడియం గ్రౌండ్స్‌లో యేర్పరచిన కార్మికవాద నగర్‌లో ప్రారంభమైంది. మధ్యాహ్నం రెండుగంటలకు పతాకావిష్కరణతో జరిగింది.

అన్ని రాష్ట్రాలనుండి 54,800 సభ్యత్వం తరవున 14 వందలమందికి పైగా ప్రతినిధులు 'శ్రేణులు తమమహాసభకు హాజరవుతున్నారు'

జాతీయ నాయకత్వాన్ని యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. టి. రోస్, మంత్రి తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య నాయకుడు శ్రీ డి. జ్ఞానయ్య, తపాలాశాఖ మూడో శ్రేణి ఉద్యోగుల యూనియన్ జిందాసు శ్రీ ఎ.ఎన్. రాజన్‌గారలు అవిష్కరించారు.

మహాసభకు కేంద్రమంత్రి శ్రీ కె. యల్. రావ్, కేంద్ర తపాలాశాఖ సంబంధించిన నలుగురు ఉన్నతాధికారులు గూడా హాజరవుతున్నారు. మహాసభ నేటినుండి నవంబరు 3వ తేదీవరకు జరుగుతుంది.

నగర ప్రధాన వీధులలో పెద్ద పూరేగింపు జరిగిన అనంతరం కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుగారు సాయంత్రం 5 గంటలకు మహాసభకు ప్రారంభించారు.

అనంతరంప్రతినిధులసమావేశంలోతపాలా ఉద్యోగుల నెదుర్కొంటున్న వివిధసమస్యలపై చర్చ ప్రారంభమైంది.

కమ్యూనిస్టుల మధ్య ఐక్యతపై శ్రీ డాంగే వివరణ

ఎర్నాకుళం, ఫిబ్రవరి 5

భారత కమ్యూనిస్టులలో తద్వారా దీనికు రాజకీయ సమస్యలే మూలకారణాలని, అ మూల కారణాలకు పరిష్కారం అర్థమైన నాడు కమ్యూనిస్టులమధ్య ఐక్యత పునరుద్ధరింపడానికి అవకాశం వుంటుందని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎ.డాంగే నేడిక్కడ పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ పేర్కొన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీకి, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి మధ్య ఐక్యతను సాధించడానికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తున్నదంటూ కొన్ని వదంతులు వస్తున్నవార్తలు పూర్తిగా నిరాధారాలని, కాగా ప్రపంచంలోని కమ్యూనిస్టు అందరి మధ్య ఐక్యత సాధించడమన్న భావనను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ వ్యక్తం చేస్తున్న సంగతి అందరికీ తెలిసినదేనని శ్రీ డాంగే అన్నారు.

"మాస్కోలో శ్రీ సుందరయ్యను కలుసుకొనడానికి మీరు మాస్కో వెళుతున్నారా?" అని ఒక విలేకరి అడుగగా 'ఆ సంగతి నాకు తెలియదు' అని శ్రీ డాంగే సమాధానమిచ్చారు.

అమెరికా గోధుమ: అమెరికా రాజకీయాలు

అమెరికాయందు గోధుమను దిగుమతి చేసుకొనడంవలన కమ్యూనిస్టుపార్టీకి అర్థంతరం లేదని, అయితే అమెరికా గోధుమతోపాటు అమెరికా రాజకీయాలనుకూడా దేశంలోకి ఎగుమతిచేయడాన్నిమాత్రం, కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని శ్రీ డాంగే మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యక్తంచేశారు.

భారత దేశంలో అమెరికా ఎదుగుల పాక్షికదిగుబడులకు కంపెనీలకు పూర్తిస్వేచ్ఛను యివ్వాలని అమెరికన్ హోటళ్ళను స్థాపించడానికి అనుమతించాలని అలా అంగీకరిస్తేనే తాను ఆహార సమస్యలను పరిష్కరించేస్తానని అమెరికా పాలక వర్గాలు చెపుతున్న మరకను భారత ప్రజలు విశ్వరించడానికి అనుకున్నారు.

కమ్యూనిస్టుపార్టీ 40వ వార్షికోత్సవం

విజయవాడలో పలుచోట్ల అరుణపతాకావిష్కరణ: మృతవీరుల సంస్మరణ

విజయవాడ, ఫిబ్రవరి 6

భారత కమ్యూనిస్టుపార్టీ 40 వ వార్షికోత్సవ కార్యక్రమాలు నేడు విజయవాడ నగరంలో వివిధప్రదేశాలలో అరుణపతాకావిష్కరణంతోను, ఈ 40 సంవత్సరాలుగా కమ్యూనిస్టు సిద్ధాంతాలకోసం ప్రాణాలర్పించిన అమరవీరుల సంస్మరణతోను ప్రారంభమైనాయి.

విజయాంధ్ర కార్యాలయంలో పత్రికా ప్రధాన సంపాదకులు శ్రీ ఏటుకూరి బలరామమూర్తిగారు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. పక్షాన విజ్ఞానసమితి కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు అధ్యక్షత వహించారు. మేనేజరు శ్రీ బోళ్ళపల్లి సత్యనారాయణగారు మాట్లాడారు.

శ్రీ బలరామమూర్తిగారు తమప్రసంగంలో 40 సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టుపార్టీ కార్మిక, కర్షక, పీడితప్రజల విముక్తికోసం పోరాడుతూ జరిపిందనీ, పోవలసిన దూరాన్ని వ్యక్తికి పాటుపడిందనీ అన్నారు. సోవియట్ సహకారంతో నేను ఏర్పడిన తొమ్మిదో పంచవర్షప్రణాళిక భారతదేశంలో అభివృద్ధి కరక్తులను బలంచేకూరిందనీ రామన్న దశలో పోరాటాలు ఉద్ధృతంగా జరుగగలవనీ, ఈ పోరాటాలకు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం వహించగలదనీ అన్నారు. ఈ నలభై సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీలో 1951 లో ఒకసారి 1962 లో మరొకసారి చీలికలు ఏర్పడ్డాయనీ, గతమూడు సంవత్సరాలుగా చైనా పార్టీ అవలంబించిన విధివ్రాసిన సిద్ధాంతాలతో అనేక సమస్యలు సంభవించాయనీ, అందులో భారత కమ్యూనిస్టు పక్షమంగా ఎక్కువగా చీలికలు ఒకటనీ అన్నారు. మార్క్సిస్టు కమ్యూనిస్టులు తమ పోరాటం విధానాలగురించి పునరాలోచించుకుంటున్న సూచనలున్నాయని నేను ఏర్పడిందని అన్నారు.

తరువాత శ్రీ బోళ్ళపల్లి సత్యనారాయణగారు మాట్లాడుతూ, భారతకమ్యూనిస్టుపార్టీ నుండి చీలిపోయి మార్క్సిస్టు పార్టీని పెట్టుకొన్నవారు తమవిధానాలను పునరాలోచించుకోవలసిన దశలో పడినారనీ, భారత కమ్యూనిస్టు పార్టీ అవలంబించిన విధానాలు సరియైనవని అనుకోవలసి వస్తుందని అన్నారు. సంవత్సరాలు గడిచినకొద్దీ విధానాలు సరియైనవనీ అనుకోవలసి వస్తుందనీ అన్నారు.

అధ్యక్షులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు గారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టుపార్టీ దేశంలో ప్రధానప్రతిపక్షంగా రూపొందించడంపే పార్టీ ప్రజలకు చేసిన అమూల్యసేవ, పార్టీలోని అనేకమంది తమ ప్రాణాలను సైతం త్యాగంచేయడమే కారణమని అన్నారు. అట్టి ఉత్తమ సంప్రదాయాలను, ప్రమాణాలను నిలబెట్టుకు మా ఏటికో చేసవలె ప్రజలలో మెలగుతూ కమ్యూనిస్టుపార్టీ ఈనాడు కృషిచేయాలనీ, కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను సాధించాలని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ జిందాబాద్, అరుణ పతాకం వర్ధిల్లాలి, అనే నినాదాలతో సభ ముగిసింది.

మధ్యాహ్నం గవర్నరుపేటలోని కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి, పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యాలయాలవద్ద ప్రత్యేకంగా నిర్మించిన మృతవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి సమర్పించారు.

పట్టణంలోని వివిధ పేటలలోను, కార్మిక కేంద్రాలలోను ఉదయం 8 గంటలకు అరుణ పతాకాలను ఆవిష్కరించారు.

కర్నూలు జిల్లాలో ప్రాతఃకాల పిచ్చకం నాయుడు పేటలో పైచి.

లూనా కార్యక్రమం పరిపూర్తి

మాస్కో, ఫిబ్రవరి 6

లూనా-9 చంద్రమండలం పరిశీలన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిందని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

మాస్కో కాలమానం ప్రకారం ఫిబ్రవరి 3 వ తేదీ సాయంకాలం 7 గంటల నుండి 8 గంట 41 నిముషాల వరకూ లూనా-9 నుండి అందిన సమాచారాన్ని విశ్లేషణ జరిపినట్లు.

అది పంపిన టెలివిజన్ చిత్రాలు అసాధారణంగా వున్నాయనీ, చంద్రోపరితలంయొక్క స్వరూపం, స్వభావాలను నిర్ణయించడానికి కావలసిన శాస్త్రీయ సమాచారం హెచ్చుగా లభించినదని చెప్పబడుతుంది.

క్యాబినెట్ హోదా కావాలనికోరుతున్న మురార్జీదేశాయ్

(ఐ. పి. పి.)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

పరిపాలనా సంస్కరణల కమిషన్ అధ్యక్షులుగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి తనకు క్యాబినెట్ మంత్రి హోదా ఒసగాలని కమిషన్ అధ్యక్షులు మురార్జీదేశాయ్ కోరుతున్నట్లు తెలుస్తున్నది. అయితే తన కోర్కెను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి తెలియజేశారట.

చంద్రునిపైబొమ్మరాళ్లు

'లూనా-9' పంపిన టెలివిజన్ చిత్రాలలో స్పష్టంగా కనిపిస్తున్నవైనం

మాస్కో ఫిబ్రవరి 5

లూనా-9 చంద్రోపరితలంపై పేరరించిన రెండు ఛాయాచిత్రాలను ఈ రోజు రాత్రి మాస్కో టెలివిజన్ ప్రసారం చేసింది. ఈ రెండు చిత్రాలు అతి స్పష్టంగా వున్నవి. చంద్రోపరితలం గురించి యింతవరకు తెలియరాని చాలా అమూల్యమైన సమాచారాన్ని, అక్కడి విచిత్రాలను చూపుతున్నవి.

లూనా ఉపగ్రహం చంద్రుని మీదకు సురక్షితంగా దిగిన 4 గంటల తరువాత యీ రెండు చిత్రాలు పేరరించబడి టెలివిజన్ తెరపై కనిపించాయి.

బొమ్మరాళ్ళతో నిండిన తండ్రో పరితలాన్ని, అక్కడక్కడా పెద్ద నెర్రెలనూ, లూనా ఉపగ్రహం కొంతభాగాన్ని కూడా ఈ చిత్రాలు చూపిస్తున్నవి. ఈ చిత్రాలలో కొంత భాగాన్ని ప్రిబర్గ్ నుండి వెంటనే శ్రోతల్ రాయ్ రేడియోగ్రామ వేదికపై కూడా చిన్న పేరరిణగలిగింది.

ఈ చిత్రాలు భూమికి 2 లక్షల 55 వేల మైళ్ళ దూరాన పేరరిణబడినవి.

రహస్య నాగాలతో త్వరలో ప్రధాని ఇందిర చర్చలు

గౌహతి, ఫిబ్రవరి 6

రహస్య నాగాల తరపు ప్రతినిధి వర్గాన్ని త్వరలో తాను కలుసుకుంటానని ప్రధాన మంత్రిణి ఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు.

సమావేశం తేదీ దాదాపు నిర్ణయం అయినదని, తాను ఢిల్లీ వెళ్ళిన తర్వాత అధికార ప్రకటన వెలువడుతుందని అమె ఢిల్లీకియాణ దేశమూ పత్రికలవారితో అన్నారు.

జనవరి 16 న షిల్లాంగులో సమావేశం ప్రారంభం కావడానికి ముందే ఈ సమావేశం జరగవచ్చునని చెప్పారు. నాగా ప్రతినిధులు, అలాగే తాను సమావేశం కోసం ఆతృతతో ఎదురుచూస్తున్నామని అన్నారు.

మొదటిసారి సమావేశం జరిగిన తర్వాత మళ్ళీ సమావేశాలు తిరిగి జరుపుకోవాలా అని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పా మంచు ప్రతిసారి సమావేశం జరగవలసిందే అని అన్నారు.

అస్సాం ముఖ్యమంత్రితో నాగాలాండ్ సమస్యను చర్చించారని అమె చెప్పారు.

ఈ చర్యలవల్ల అస్సాం రాష్ట్ర సమస్యలను కొంతవరకు అర్థంచేసుకోగలిగానని తెలిపారు.

తేనుకిహోటో ఇరోలాంగనక మధ్యస్థంగా జరిగిన తొక్కిసలాటలో 12 మంది మరణించిన సంగతి జ్ఞప్తికి వచ్చింది. అది హృదయవిదారక మైన అని తన విచారం వెలిబుచ్చారు.

'కార్మికుల్ని దోచుకు వటం ద్వారా ఏ పరిశ్రమా అభివృద్ధి కారాదు'

కేంద్ర కార్మికమంత్రి జగ్‌జీవన్‌రాం ఉద్ఘాటన

అగ్రా, ఫిబ్రవరి 6

కార్మికుల్ని దోపిడికి గురిచేయడంద్వారా యే పరిశ్రమ అభివృద్ధి చెందటానికి వీలులేదని కేంద్ర కార్మిక మంత్రి జగ్‌జీవన్‌రాం నేడిక్కడ అఖిలభారత చర్మకార, వస్తువుల ఉత్పత్తిదార్ల రెండవ మహాసభ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

కార్మికులకు న్యాయమైన వేతనాలు యివ్వలేని పరిశ్రమలవలనకి హక్కేలేదు. అని ఆయన చెప్పారు.

కార్మికులకు రక్షణనిచ్చి ఉత్పత్తిని పెంచడానికి వీలుగా వారి నైపుణ్యాన్ని పెంచడానికి పరిశ్రమాధినేతలు యత్నించాలని సూచించారు.

'జాతీయోద్యమానికి అవసరమయిన పరిశ్రమ అన్నటికీ ప్రభుత్వం రక్షణ కల్పించుకుంది. ప్రోత్సాహం యిస్తుంది. సహకారం చేస్తుంది." అని ఆయన చెప్పారు.

దొంగతనంగా జేరేస్తున్న విలాస వస్తువుల పట్టివేత

బొంబాయి, ఫిబ్రవరి 6

బొంబాయికి తూర్పుగా 55 మైళ్ళలో కోటి రూపాయల విలువగల విలాసవస్తువులను దొంగతనంగా దేశంలోకి చేరవేస్తుండగా ఎక్కువ అరెస్టులు పట్టుకున్నారు.

ఈ వస్తువులు పరిసరాలలో తీసుకుపోతూ పడవలద్వారా తీరానికి చేర్చినట్లు అరెస్టయిన కొందరు తెలిపారు. ఈ సందర్భంలో వస్తువులు స్వాధీనం అరెస్టులు జరిగినట్లు తెలిపారు.

గోవిందన్ నాయర్‌తో శ్రీ డాంగే భేటి

త్రివేండ్రం, ఫిబ్రవరి 6

పోలీసు అత్యాచారాలకు విరవనగా విరాట్ దీక్ష సాగించుకున్న పార్టీ సెంట్రల్ సభ్యులు శ్రీ ఎం. ఎన్. గోవిందన్ నాయర్‌ను నేడు భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఏ. డాంగే కలుసుకొని, పరామర్శించారు.

శ్రీ డాంగే ఎర్నాకుళం నుండి నేటి మధ్యాహ్నం యిక్కడికి వచ్చారు.

శ్రీగోవిందన్ నాయర్‌తో శ్రీ డాంగే ఒక గంట పైగా మాట్లాడారు.

ఫిబ్రవరి 1 వ తేదీ లాఠీఛార్జీలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని శ్రీ డాంగే వెళ్ళి పరామర్శించి వచ్చారు.

శ్రీడాంగేతోపాటు రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ అచ్యుతమేనన్‌కూడా హాస్పిటల్‌కు వెళ్ళిన వారిలో వున్నారు.

తిరువాంకూరు సేవను హెచ్చరించాలి, పోలీసు అత్యాచారాలపై న్యాయవిచారణ జరిపించాలని గోవిందన్ నాయర్ ఫిబ్రవరి 3 వ తేదీనుండి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

గుజరాత్‌లో మరనాగళ్ల ఫ్యాక్టరీ

[ఐ. పి. ఏ. విలేకరి]

రాజకోట, ఫిబ్రవరి 6

రెండుకోట్లరూపాయలఖర్చుతోగుజరాత్‌లో మరనాగళ్ళ ఫ్యాక్టరిని స్థాపించ బోతున్నట్లు తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే మరనాగళ్ళ అరవై శాతం ఎగుమతి అవుతుంది.

నాగపూర్, పూనాలలో చట్టబద్ధ రేషనింగ్

బొంబాయి ఫిబ్రవరి 6

నాగపూర్, పూనా, షోలాపూర్, గ్రేటర్ బొంబాయిలలో వచ్చేనెల 1 వ తేదీనుండి చట్టబద్ధ రేషనింగ్ ప్రవేశపెడతారు.

రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రి ఎన్నిక

జైపూర్, ఫిబ్రవరి 6

శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా స్థానంలో కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవడం కోసం రాజస్థాన్ కాంగ్రెస్ శాసనసభాపక్షం ఫిబ్రవరి 15 వ సమావేశం కానున్నది.

అజిత్ ప్రసాద్ జైన్ ఢిల్లీ ప్రయాణం

త్రివేండ్రం, ఫిబ్రవరి 6

కేరళ గవర్నరు పదవికి రాజీనామా యిచ్చిన శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడుదయం విమానంలో ఢిల్లీ వెళ్ళిపోయారు.

ఈయన 10 నెలలపాటు కేరళ గవర్నరుగా పని చేశారు.

కేంద్రప్రభుత్వ శుష్క వాగ్దానాలు గోవా ముఖ్యమంత్రి విమర్శ

పాణజి మే, ఫిబ్రవరి 5

గోవాకు మాతం కేంద్రం పెద్దగా వాగ్దానాలను చేస్తున్నదని అభివర్ణిస్తూ మాత్రం సరిపోదని గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద బాండోడ్కర్ విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వ మాటలకు చేతలకు మధ్య వున్న తేడాను అర్థంచేసుకోవడం కూడా ప్రారంభించానని ఆయన అన్నారు.

కనకోనా కాలూనా మార్పెమ్‌వద్ద ఒక హైస్కూలు వజ్రోత్సవాల సందర్భంగా గత రాత్రి శ్రీ బాండోడ్కర్ ప్రసంగిస్తూ తమకు కేంద్రంచేసిన వాగ్దానాలు నెరవేర్చుకోవడానికి కొనుక్కున్నా, ప్రజలు నమ్మేయాలని అన్నారు.

పంచదారపై కంట్రోలు రద్దుకుమంత్రివిముఖత

అనావృష్టిదృష్ట్యా తప్పదని ఆహారమంత్రివివరణ

బొంబాయి, ఫిబ్రవరి 6

దేశంలో పంచదార సంతృప్తికరంగా దొరుకుతున్నప్పటికీ దాని మీద కంట్రోళ్ళు తొలగించబడతారని ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు పత్రికా విలేకరుల సభలో చెప్పారు.

ఈ ఏడాది తీవ్రమయిన అనావృష్టి పరిస్థితి దాపరించేదే ఈ దశలో పంచదారమీద కంట్రోళ్ళు తొలగించబడతారని ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు పత్రికా విలేకరుల సభలో చెప్పారు.

ఈ ఏడాది తీవ్రమయిన అనావృష్టి పరిస్థితి దాపరించడంచేత ఈ దశలో పంచదారమీద కంట్రోళ్ళు తొలగించబడడం చాలా ప్రమాదకరమని ఆయన అన్నారు.

ఈ ఏడాది కంట్రోలు తొలగిస్తే, తప్పనిసరి పరిస్థితి వుండడం కష్టమవుతుంది. ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆయన అన్నారు.

కూరగాయల సంబంధిత ఉత్పత్తి తగ్గిపోవడం వలన ప్రజలు మార్కెట్లలో పడుకుని లేకున్నారని. ఆ అవకాశాన్ని భారతదేశం ఎదుకు వుపయోగించుకోవాలని విలేకరులు అడిగేసు.

ధరలదొక సమస్య కావడంచేత అది సాధ్యంకాదని మంత్రి చెప్పేసు. అలాగే ఎగుమతులు పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.

అపోహలకి సంబంధించి విలేకరులాయనను అనేక ప్రశ్నలు వేశారు. పూర్తిగా స్వేచ్ఛా వ్యాపారానికి వదలడమూ కాదుంటా. పూర్తిగా రాష్ట్రీకరణ చెయ్యడమూ కాదుండా మధ్యేమార్గం తొక్కడం ఉత్తమమని ఆయన అన్నారు.

ప్రతి రాష్ట్రంలోనూ ఒక్కొక్క రకం పరిస్థితులుండడంచేత దేశమంతటికీ ఒకే రకమైన విధానాన్ని అనుసరించడం సాధ్యం కాదన్నారు. మహారాష్ట్రంలో పరిస్థితులు కట్టుదిట్టంగా వుండడ చేత అక్కడ పూర్తి పేకరణ గుత్తకొనుగోలూ అ రాష్ట్రంలో సాధ్యమవుతుందనీ, పరిస్థితులు సంబంధిత కారణాల దృష్ట్యా ఇతర రాష్ట్రాలు కొన్నిచోట్ల అలా సాధ్యం కాదనీ అయన అన్నారు.

బోనస్‌పద్ధతికి కూడ అదే ఇబ్బంది వున్నదన్నాడు. ఆ పద్ధతి మందిగానేవుంది. దాని కదుకోసమాంపి కేంద్రం అభిప్రాయపడుతున్నా అది పెద్దగా సాధ్యంగా కనబడ లేదన్నారు.

"సమస్య అన్నింటికీ మూలం ఆహారం. దేశం మొత్తంగా లోటుదేశం. అందువలన అక్కడా అక్కడా మినహాయింపులేదేగాక మీద ఒత్తిడి పడుతుంది. ఇలా ఇతర ఇబ్బందులు కూడా వున్నాయని" అయన అన్నారు.

"అయితే ఒక్కటి నిశ్చయం, మన అనుభవాన్ని పటిష్టపర్చి వ్యాపారానికి వదలడం మీద కాదు. అయితే మొత్తం రాష్ట్రం ఆహార పేకరింపడమూ అవసరం మాత్రం కాదని తెలుసుకున్నాం. ఈ రెంటికీ మధ్య వ్యవహరించడం ఉత్తమం. అందువలన ఇప్పుడు కేంద్రం చేసిన ఒక విధానం మనకున్న పరిస్థితులకనుగుణంగా మిగతా రాష్ట్రాలను తరిలించుకుని తరువాత రాష్ట్రాలను పరిశీలించేయాలని నిర్ణయించడమైంది." అని అయన అన్నారు.

రాష్ట్రాలలో చట్టబద్ధ రేషనింగ్

నాగపూర్, పూనా, షోలాపూర్, గ్రేటర్ బొంబాయిలలో వచ్చేనెల 1 వ తేదీనుండి చట్టబద్ధ రేషనింగ్ ప్రవేశపెడతారు.

కైరో - పెకింగ్ సంబంధాలు విషమిస్తున్న సూచన

కైరో, ఫిబ్రవరి 6

ఐక్య అరబ్ రిపబ్లిక్ కు, చైనాకు మధ్య సంబంధాలు విషమిస్తున్న సూచనలు కనపడుతున్నవని ఏ. టి. ఐ. విలేకరి తెలుపుతున్నాడు.

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్‌ను హత్యచేయడానికి జరిగిన ఎన్నికలు ఆలోచించదగినవి 'అన' అనే వ్యక్తికి కైరోలోని చైనా రాయబారి, సైనిక దౌత్య ప్రతినిధి, సహచరులు సంబంధ ఫిబ్రవరి 8,500 పౌండులను అందజేశారని ఇక్కడ అధికార వర్గాలవారు ఆరోపిస్తున్నారు. చైనా రాయబారి, సైనిక దౌత్య ప్రతినిధి, సహచరులు సంబంధ ఫిబ్రవరి కైరోనుండి స్వదేశానికి వెళ్ళిపోయారు.

ఇది ఇలా వుండగా, ఇజ్రాయిల్ ఇస్రాయిల్ కొన్ని రోజులనాడు, ఇక్కడ చైనా రాయబార కార్యాలయంలో దాడులు, తరువాత రహస్యంగా పెకింగ్‌కు వెళ్ళిపోయినట్లు తెలుస్తున్నది.

హవానాలో అసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల సదస్సు జరుగుతున్న సమయంలో. ఇజ్రాయిల్ ఇస్రాయిల్ రాయబారి కొన్ని రోజులనాడు. ఇక్కడ చైనా రాయబార కార్యాలయంలో దాడులు, తరువాత రహస్యంగా పెకింగ్‌కు వెళ్ళిపోయినట్లు తెలుస్తున్నది.

జాన్సన్ వెనుదిరిగిపోక

హొనులులూలో అమెరికా అధ్యక్షునికి ఎదురైన 'స్వాగతం'

హోనోలులూ, ఫిబ్రవరి 6

వైగాన్ ప్రదేశ నాయకుల కోసం, వియత్నాం యుద్ధానికి ప్రత్యక్షంగా సారథ్యం వహిస్తున్న అమెరికా వైమానికదళాలకోసం సంప్రదింపులకోసం అధ్యక్షుడు జాన్సన్ ఇలా రోజు హోనోలులూ విమానాశ్రయానికి చేరే సరికి, హవాయ్ విద్యార్థులు "హంతకుడా వెనుదిరిగి పో!" "వియత్నాంలో మీ కత్తిని పాతేవాళ్లు కూడా దొరకరు" అనే నినాదాలతో స్వాగత మిచ్చారు.

బెల్జియంలో రాజకీయ సంక్షోభం

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 5

బొగుసుదుల మూసివేత, దాడులతో పెట్టిన సమ్మె కారణంగా రాజీనామా చేసిన ప్రధాని ఏయరీ అర్మిల్ తిరిగి తన ప్రభుత్వాన్ని కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నారు.

అర్మిల్ ప్రయత్నాలను రాజు బాడోయిన్ పూర్తి బలపర్చుతున్నారు.

విశాలాంధ్ర

'చందమామా ఉండు, త్వరలో వచ్చి నిన్ను చూస్తాం'

ఒడిలోని బుడుతణ్ణి బుజ్జగించడానికి తల్లి "చందమామ రావె, జాబిల్లిరావె" అంటూ అనాదినుండి తేరి పాడుతూవుంది. చంద్రుడు అలా రావడం అసాధ్యమని తెలిసి, దుస్సాధ్యమయిన కోర్కెలు కోరితే 'చంద్రునికోసం మారాము చేయటం' అంటారు ఇంగ్లీషులో.

చంద్రుణ్ణిగురించి కల్పనా జగత్తులో ఎన్నో మధురోహలు అల్లుకొన్న మానవుడు ఈనాడు అంతరిక్ష యాత్రికుడు నికొలయేవ్‌గా "చందమామా, కొంచెం వుండు, త్వరలో వచ్చి నిన్ను చూస్తాం"అని సీరియస్‌గా అనగలుగుతాడని ఎవ రూహించారు?

సోవియట్ ప్రయోగించిన 'లొమ్మిదవ లూనా' శిశు రాగ్రంపై ఖగరాజువలెనుగా చంద్రోపరితలంపై నెమ్మదిగా దిగడంతో అద్యతన భవిష్యత్తునే మానవుడు చంద్ర మండలంపై అడుగు మోపడం కాయమని తేలింది.

సోవియట్ యూనియన్ ప్రపంచ చరిత్రలో ప్రథమంగా కృత్రిమ ఉపగ్రహం వృషించింది. ప్రప్రథమంగా అంతరిక్షంలోకి మానవుని పంపి, సురక్షితంగా భూమికి కొనివచ్చింది నేడు లూనా రోదసినౌకను మొదటి సారిగా, భద్రంగా చంద్రమండలంపై దింపడంతో అంతరిక్షయానంలో మరో చరిత్రాత్మకమైన విజయం సాధించింది

భూమిచుట్టూ సుమారు 60 మైళ్ళ ఎత్తువరకు గాలి పొరవున్నందువల్ల రోదసినుండి భూమిపైకి అంతరిక్ష నౌకను దింపటంలో శాస్త్రజ్ఞులకు ఎదురైన చిక్కులు ఒకరకమైనవైతే వాతావరణ రహితమయిన చంద్ర మండలంపై రోదసి నౌకను దింపడంలో వీరు ఎదుర్కొన్న చిక్కులు మరొక విధమైనవి.

భూమ్యాకర్షణ శక్తితో మహా వేగంగా కిందికి దూసుకొని వస్తున్న అంతరిక్షనౌక వాతావరణం రాపిడివల్ల బద్దలవటం కాకుండా రక్షించవలే దెలా అనే ప్రశ్నను ఆనాడు శాస్త్రజ్ఞులు పరిష్కరించవలసి వచ్చింది.

చంద్రాకర్షణ పరిధిలోనికి ప్రవేశించిన నౌకకు అలాంటి ప్రమాదం లేదు. తాని గాలి పొర లేనందువల్ల దాని వేగాన్ని మందగింప జేసేందుకు గాలి గుమ్మటాలాంటి సాధనాలు పనికిరావు. అందువల్ల రోదసి నౌక చంద్రోపరి తలంతో ఢీకొని ముక్కచెక్కలై పోకుండా వుండేందుకు దాని గమనవేగాన్ని తగ్గించే ఉపాయాంతరాలు అన్వేషించడం అవసరమైంది. గంటకు 10,000 కిలోమీటర్ల వేగంతో చంద్రుని వైపుగా పయనిస్తున్న లూనా-9 చంద్రోపరితలాన్ని సమీపించేటప్పటికి గంటకు 24 కిలోమీటర్ల వేగంతో దిగ నారంభించినదంటే రెండులక్షల 60వేల మైళ్ళ దూరంలో వున్న భూమినుండి రోదసినౌక గమన వేగాన్ని అవసరమైన మేరకు తగ్గించే సమస్యను సోవియట్ శాస్త్రజ్ఞులు పరిష్కరించారన్నమాటే.

శాస్త్రవార్తలను బట్టి బ్రిటన్‌లోని జోడ్రిల్ బ్యాంక్ రేడియో - టెలిస్కోప్ కేంద్రంకూడ లూనా-9 భూమిపైకి పంపుతున్న సాంకేతిక ధ్వనులను సమాహరించి చిత్రాలుగా మార్చగలిగిందని తెలుస్తూవుంది.

చంద్రమండల ఉపరితలం అనేక అడుగుల ఎత్తువరకు ధూళితో కప్పబడివున్నందువల్ల మానవుడు చంద్రునిపై కాలూనడం అసాధ్యమని ఇదివరకు శాస్త్రజ్ఞులు కొందరు చెప్పిన జోస్యం నిజం కాదని రుజువైంది. ఈ ధూళిపొర కొన్ని అంగుళాల కన్న దట్టంగా లేదనీ చంద్రునిపై భాగం శిలామయంగా, పుంటనీ లూనా 9 పంపిన ఛాయాచిత్రాలు స్పష్టం చేస్తున్నాయి.

పోలేచంద్రమండల ఉష్ణోగ్రత ఉల్కాపతనంవల్ల అక్కడగల ప్రమాణాలు, చంద్రాకర్షణశక్తి పరిమాణం, రేడియో ధార్మికశక్తి త్రివిధ మొదలగు విషయాలను గురించి ప్రపంచానికి ఇంకా తెలియదు సోవియట్ శాస్త్రజ్ఞులు లూనా-9 పంపుతున్న సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించి పరిశీలన చేస్తున్నారు. త్వరలోనే ప్రపంచానికి చంద్రునిగురించిన నవివరసమాచారం తెలియగలదనడంలో సందేహంలేదు.

భారత కమ్యూనిస్టుపార్టీ 40 సంవత్సరాల ప్రజా సేవ

దమనకాండను ఎదుర్కొంటూ ప్రజా పోరాటాలు నడిపిన మహోజ్జ్వల చరిత్ర

సువత్సరంకిందట బొంబాయిలో జరిగిన 7వ పార్టీ కాంగ్రెసు నిర్ణయం మేరకు మా భారత కమ్యూనిస్టుపార్టీ 40 వ వార్షికోత్సవం జరుపుకుంటున్నాం. గత నలభయ్యేళ్ళ కాలంలో మన దేశంలోని ఎదంగా అనేక విక్కట్టు లెదురయ్యాయి. అయినప్పటికీ యీ అత్యల్పాన్ని దాటా ఎదిగుతూనే జనబాహుళ్యపు నమ్మకాన్ని సంపాదించుకొని వస్తున్నది.

మన పార్టీ దిగిపోయివున్న తరుణంలో, ఆ దీనస్థితి యేర్పడిన దుస్థితులను ఎదుర్కోవలసినందువల్ల వచ్చిన, అందువల్ల కలుగుతున్నచిక్కులవల్ల యీ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని మన మనుకుంటున్నాం. మన పార్టీ పుట్టి పెరిగిన సందర్భాలనూ, వివిధదశలనుగురించి గత మన అనుభవాలనుగురించి నేటి మన అనుభవాలతో పోల్చి చెప్పుతూ కొన్ని విషయాలను గుర్తుచేస్తున్నాం.

ఉమ్మడి అంశాలన్నవే, రోటీపాలిటిక్సు అక్కడ పాటించతగిన అంశాలన్నవే మన దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరతకలవు. మనం గమనిస్తున్నాం. జాతీయ పునరుజ్జీవనకోసం, సోషలిజంకోసం, శాస్త్రీయ భావాలు నిర్మాణంకొరకు సోషలిస్టు ప్రపంచంనుండీ ఉత్తేజంపొందే దారులన్నిటా రోనూ అక్కడనే మనం కోసుకుంటున్నాం.

ఈనాడు మనం మొట్టమొదట చేసుకోవలసింది— మనపార్టీకోసం మనపార్టీ ఎదుగుకోసం, దాని పురోభివృద్ధికోసం తమ అనుభవాలు అర్థించినవి. అపారత్యాగాలు చేసిన దక్షతశీలులూ, అతి అనుభవసంపన్నులు తమ అనుభవాలనుపంచి అర్థించిన అమూల్యమైనవి కృతజ్ఞతతో సంస్మరించుకుంటూ వాటి స్మృతికి జోహార్లు అర్పించడం, వారి త్యాగాలే మన ఉమ్మడి వారసత్వం.

గత నలభై యేండ్లకాలంలో, మనదేశస్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలోనూ, సంఘర్షణలు కార్మికోద్యమంలోనూ, శాంతి, స్వాతంత్ర్యం, సోషలిజం అనుయాయులకోసం జరిగిన పోరాటంలోనూ, మన అందరికీ ఉత్తేజకరమైన ఉమ్మడి సూత్రాలూ, అనుభవాలూ, సిద్ధాంతాన్ని మన మీకు గుర్తు చేసుకోవాలి.

మన నలభై యేండ్ల అనుభవాలనుండి గుణపాఠాలను తీసుకోవలసిన సందర్భంలోనే మన పనితీరూ, పద్ధతులూ గూడా చేరదీసుకొని ముందుకు పోగలిగినట్లయితే, ఉత్తేజమూ, మన విశ్వాసమూ పొందాలి, పార్టీలో సమస్యల పాలనలూ జటిలతలూ మారవేదో తెలుసుకోవాలి, ఈ గుణపాఠాలు మన శాంతి పురోభివృద్ధికి కృషికి, పోరాటాలకు మరింత పురోభివృద్ధి పాఠానికు మార్గదర్శకం అవాలి.

సమగ్ర పూర్వకమైన, మూల సిద్ధాంతపరమైన పరిశీలనతో, గత అనుభవాలనుండి పేర్కొనగలిగినంత మేర మన అవగాహనను పెంచుకొని, మన అవగాహనకు అనుగుణంగా మన పనితీరు అవగాహనకు అనుగుణంగా మన పనితీరు అవగాహనకు అనుగుణంగా మన పనితీరు

ఆహారసమస్యను పరిష్కరించకపోతే కేరళలోవలె విస్తృతఉద్యమంతప్పదు

చిత్తూరుజిల్లా రైతు మహాసభలో ప్రసంగిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి హెచ్చరిక

పుత్తూరు, ఫిబ్రవరి 5

మన దేశం స్వాతంత్ర్యం సంపాదించిన 18 సంవత్సరాల అనంతరంకూడా ఆహార స్వయం పోషకత్వాన్ని సాధించలేకపోవడానికి ఈ తన్ని సంవత్సరాలుగాసాగిన కాంగ్రెస్ ప్రభుత్వవిధానాలే కారణమనీ, అధికాహారోత్పత్తికి ఈనాటికీ గుదిబండగా ఉన్న గైరుహాజరు భూస్వామ్య విధానాన్ని రద్దు చేయకపోవడం, పండిన ఆహారధాన్యాలను దొంగవ్యాపారులు అక్రమ నిల్వదారులు, అధికలాభార్జనపరులు చేజిక్కించుకుంటూంటే వారిపై కఠినచర్యలు తీసుకోకపోవడం నేటి ఆహార కొరతకు అధిక ధరలకు కారణమనీ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఇక్కడ విమర్శించారు.

ఈ లోపభూయిష్ట విధానం ఫలితంగానే ఇప్పటికి రు 1500 కోటరూపాయలను ఆహార దిగుమతులకోసం వెచ్చించవలసి వచ్చిందనీ, అమెరికా ఆహారంపై అధికాధికంగా ఆధారపడవలసిన దుస్థితి పడుతూందనీ శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు. ప్రభుత్వం ఈ విధానాలను మార్చుకోకపోతే ఆహార సమస్య పరిష్కరించలేదనీ. అందుచే ఇప్పుడైనా ప్రభుత్వము తన విధానాలను మార్చుకోవాలనీ అన్నారు. అలా కానిపక్షంలో ప్రభుత్వ విధానాలను మార్చేటందుకు కేరళలో వలె విశాల ఉద్యమాన్ని నిర్మించక తప్పదని ఆయన హెచ్చరించారు.

చిత్తూరుజిల్లా రైతుమహాసభ జనవరి నెల 29-30 తేదీలలో పుత్తూరులో జరిగింది. 30వ తేదీ రాత్రి ధర్మరాజు గుడిప్రాంగణంలో బహిరంగసభ జరిగినది. 1000 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. పొరుగు పొరుగు దేశములు పడుచున్నను ప్రజలందరు తారి వసంగాన్ని శ్రద్ధగా వినడం ఉత్సాహకరంగా వుందినది.

జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ కాయం రామచంద్రారెడ్డిగారు సభకు అధ్యక్షతవహించారు. అధ్యక్షులు తన తొలివచనములలో జిల్లా రైతు మహాసభ తీర్మానాలను చదువుచు, రైతు సంఘాన్ని బలాన్ని బహుజనసంపంగా నిర్మించుటకు తోడ్పడవలసిన ఆవశ్యకతను వివరించారు.

తదుపరి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారి రిలా ఉపన్యసించారు.

"స్వాతంత్ర్యం వచ్చిన పిదప 30 లక్షల టన్నుల ధాన్యం కొరవున్నదని అమెరికా నుండి దిగుమతి చేసుకొనుటకు పూనుకొని, నేడు 1 కోటిటన్నుల ధాన్యం దిగుమతి చేసుకొనే స్థితికి చేరుకున్నాం. దీనివలన యిప్పటికే 1500 కోట్ల రూపాయల విలువ విదేశీ మారకద్రవ్యం వెచ్చించాము. అంత కంటకూ ఎక్కువగా ఆహారధాన్యాల కొరకు అమెరికాపై ఆధారపడడం దేశ ప్రయోజనాలకు హానికరంగా పరిణమిస్తున్నది.

ఈ విధంగా ఆహారసమస్య విషమించడానికి ప్రభుత్వ విధానాలే కారణం. వ్యవసాయంమీద ఆధారపడి జీవనము కష్టపడి సంపాదించే క్రమ జీవులలో అత్యధిక భాగానికి భూమిలేకపోవడం, సొంతభూమి యెక్కువున్నదోకూడ తెలియని పెద్ద భూస్వాములు, పెత్తందారులు చేలలోనే భూమిలో అత్యధికభాగం భూమి వుండడం అధికాహార పుత్తిత్తి అదుపం.

కష్టపడి పండించే ఒక యెకరు అంతే, అసంటుమ వక్రమముగా పంపిణీ చేయడం మరొక ఎత్తుగా వున్నది. సూటికి 90 మంది రైతులు పంట పండిన నెలరోజుల లోపలనే అమ్మేదరకు. ఆహార ధాన్యాన్ని కొనేవరకు అందుబాటయ్యే దరకు చాల వ్యత్యాసంవున్నది. దేశం మొత్తం మీద ఆహార ధాన్యాల సంపంధి కార్యక్రమం ప్రభుత్వమే నిర్వహించ కలిగే ప్రజలకు ప్రస్తుతం అందుబాటయ్యే దరకన్నా ఇంకా తక్కువ దరకు అందించవచ్చును. సాధారణ రైతులు అమ్మే దరకన్నా ఇంకా కొంతఎక్కువ దర చెల్లింప వచ్చును. ఈ విధానం యావత్తునకి అంటే విక్రయదారులకి కొనుగోలు దారులకి లాభకరమైనదిగా వుంటుంది.

కాని ప్రభుత్వం పై విధంగా సంపంధి దాన్యతను తీసుకొనుటకు నిరాకరించి, ఉదాసీనం చూపుటవలన దేశంలో ఆహార కొరత ఏర్పడి ధాన్యం ధర విపరీతంగా పెరిగిపోవుచున్నది. మిగుడు రాష్ట్రాలలో సహితం ధాన్యం లోటు వున్నది. అమెరికాపై అధారపడుతూ, నారదుగు మరుతుంను అంగీకరించే దుస్థితికి ప్రభుత్వం దిగజారింది.

ఇంజరు భూముల సంపంధిలో కూడ జాగు చేయడం, సాగుదార్లపై పెనాల్టీలు మొక్కువగా వేయడం అధికాహార ఉత్పత్తికి తోడ్పడదు. పారెళ్లు ఇంజరని, పట్టుపల మేతకొరకు బీటాయించి రకరకాలుగా అటంకములువెన్న పేదలకు ఇంజరు సంపదలో అవకాశం చేయుట దేశప్రయోజనములకు విరుద్ధం.

ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కరించదని పరిస్థితులలో కేరళలో జరిగినట్లు ప్రజలు తమ ప్రజాప్రభుత్వాన్ని నిర్మించి ప్రభుత్వాన్ని రాంగదీయుటకు పూనుకొనగలరు అని హెచ్చరించారు.

తరువాత జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ వి. రామారెడ్డి, శ్రీ జి. శేషయ్య జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. కృష్ణారెడ్డి వుపన్యసించారు.

అనంతరం శ్రీ కమ్మ పోదరుడు. రాజం పేట బ్రహ్మకవిదళం. వైజ్ఞానిక ప్రదర్శన చిత్ర ప్రజలను ఉత్తేజపరచారు. (పి. వి.)

'కేరళ బంద్' లో కాంగ్రెసు పాల్గొనడం శోచనీయమట!

కేరళతిరుగుబాటు కాంగ్రెసునాయకుని ప్రసంగం

మంగళూరు ఫిబ్రవరి 6

కేరళ బంద్ సందర్భంలో కాంగ్రెస్‌పార్టీ సహకరించడం ద్వారా కమ్యూనిస్టుపార్టీ బలాన్ని పెంచుకొనడానికి అవకాశ మిచ్చిందనీ. ఇది రాష్ట్రంలోని ప్రజా తంత్ర ఉద్యమాలన్నింటికీ పెద్ద దెబ్బఅనీ కేరళ పోలీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శె. యం జార్జి నేడిక్కడ ఆరోపించారు.

'కేరళ కాంగ్రెస్' ముస్లింలీగ్ అధ్యక్షుడు సీ.హెచ్.కడ్డ జరిగిన బహిరంగ సభలో శ్రీ జార్జి మాట్లాడుతూ దక్షిణ ఆహారమండలాన్ని పునరుద్ధరించడం, నిత్యం రవాణాపై ఆంక్షలు తగ్గించడం జరిగితే ఆహార కొట్టతను తగ్గించగలదన్నారు.

ముస్లింలీగ్ ఎన్నికల ఎత్తుగడలు

ఇదే సభలోనే అఖిలభారత ముస్లింలీగ్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ కాంగ్రెసును గద్దె దింపడానికి రాబోయే ఎన్నికలలో 'ప్రజాతంత్రక శక్తుల'ఐక్యసంఘటన నిర్మించడానికి తమ పార్టీ కాయక శక్తులాకృషిచేయగలదన్నారు. ఈ సందర్భంగా తాము ఇప్పటికి ఇతర 'మిత్రపార్టీలతో' సంధానాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ నుచ్చకపోయిన దేశానికి దారిద్ర్యాన్ని కష్టనష్టాలను కొనితెచ్చిందన్నారు. చైనా పాక్ దురాక్రమణ సమయంలో భారతదేశంలోని ముస్లింలు తాము భారత ప్రజాపక్షంతో ఒకటిగా ఉన్నట్లు రుజువు చేసుకున్నదన్నారు.

కేరళ ముస్లింలీగు నిర్ణయం

ఈ వెలాఖరున కేరళలో నియంత్రేవన్ కమిషనుకి కొన్నంతకు పెండకపోతే రాష్ట్రవ్యాప్తిత ఆందోళన కొనసాగించే విషయమై కేరళముస్లింలీగ్ వరికిలిస్తున్నది. తమ భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడానికి నేడిక్కడ జరిగిన ముస్లింలీగ్ కార్యవర్గ సమావేశం ఏడుగురు సభ్యులతో ఒక కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసింది.

ఆహార సమస్యను నాయకులకే వదలి వేసిన విద్యార్థుల తమ ఆహార ఆందోళనను విరమించాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

రాష్ట్రంలో దుర్భరపరిస్థితులకు పోలీసుల అత్యాచారాలే కారణమని విరసించింది. ఆహారాందోళన సమయంలో అరెస్టుచేసిన వారినందరిని వదలివేసి, పోలీసుకాల్పుల లాఠీచార్జీలపై బహిరంగ విచారణ జరపాలని కోరుతూ తీర్మానించింది.

తాష్కెంట్ ప్రకటనకు సమర్థన

తాష్కెంట్ ప్రకటనను హర్షిస్తూ దానిని అమలు జరపడంలో ప్రభుత్వానికి తమపార్టీ పూర్తిగా మద్దతు నివ్వగలదని స్పష్టీకరిస్తూ తీర్మానించింది.

కేరళ కాంగ్రెస్ మీటింగు నిలుపుదల

తిరువనంతపురంలోని రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంముందు ఏకాకేంగ్ జరిపే కార్యక్రమాన్ని తమపార్టీ విరమించుకొన్నదని కేరళ పోలీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జార్జి చెప్పారు.

కేవ తేదీనుండి తమ ఆందోళనోద్యమంలో ద్వితీయ పర్వం ప్రారంభమౌతున్నదన్నారు.

ఈ ఆందోళన సందర్భంలో తమపార్టీ కమ్యూనిస్టేతర, మార్క్సిస్టేతర పార్టీలన్నింటితోనూ పూర్తిగా సహకరిస్తుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో విద్యార్థులను ఈ ఆందోళనోద్యమంలోకి తీసుకొని వచ్చిన ఘనత కాంగ్రెసుదేనని ఆయన చెప్పారు. తమ పార్టీ కాంగ్రెసుతో కలిసే సమస్యే లేదని అయితే ప్రధానమైన సమస్యల విషయంలో కాంగ్రెసుతో సహకరిస్తుందని అన్నారు.

వచ్చే ఎన్నికలలో ఐక్య సంఘటన నిర్మాణానికై తాము ముస్లింలీగ్ నాయకులతో సంధానాలు సాగిస్తున్నామన్నారు. ముస్లింలీగుతో గత ఎన్నికలలో తాము చేసుకొన్న ఒప్పందం ఇంకా అమలులోనే ఉన్నదన్నారు. తమ పార్టీకి జననాయకుడు డి. యం. కె. తో పొత్తు లేదని చెప్పారు.

ఐ. యస్. టి. యు. సి. నాయకుని దుర్గ

ఆహారాందోళన సాగుతుండగ అతివాద పార్టీల సమరసమి కేరళలో ఆహారరంగాన్ని కేవలం తమ పార్టీ రాజకీయప్రయోజనాలకే వినియోగించుకొన్నదని ఐ.ఎన్.టి.యు.సి కేరళాల అధ్యక్షుడు ఏ. యం. స్టీఫెన్ అన్నారు.

శ్రీ స్టీఫెన్ నేడు క్విలాన్‌లో ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కేరళలోని ఆహార సమస్య తీవ్రత రాష్ట్రానికి పూర్తిగా తెలుసనీ, ఈ సమయంలో ఆందోళన కొనసాగించడం సమస్యా పరిష్కారానికి ఈ సందర్భంలో ప్రభుత్వపతనానికు దగ్గజేయడానికే తోడ్పడుతుందనీ అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న 'రాజకీయోద్యమాన్ని' వ్యతిరేకించడానికి, ఐ. యన్. టి. యు సి. కాయకర్తలు ప్రయత్నించగలదని ఆందోళన పడుతూ కార్మికులు ఎలాంటి సమ్మెలు చేయకుండా చూడడానికి తమ సంఘం ప్రయత్నించ గలదనీ ఆయన అన్నారు.

లీప్జిగ్‌లో ప్రపంచ ప్రదర్శన

భారత్ పెద్దయెత్తున సమాయత్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

మార్చి 6 నుండి 15 వ్రస్తిగరోజులిగ్గే జరగవలసి భారతదేశం పాల్గొంటున్నదని ప్రదర్శన నిర్వహణలోతమదేశం పక్షాన పాల్గొనాలని ఆహ్వానించిందుకు పెద్దఎత్తున ప్రదర్శనకు సన్నద్ధమవుతుందని కార్యదర్శి శ్రీ ఎ. వి. లెమింటోఖెడ్ నేడు ప్రకటన ద్వారా చెప్పారు. అగ్నేయాసియా యా దేశాలలో తూర్పు జర్మనీ చేస్తున్న ఏకైక వ్యాపారంలో భారత దేశానికి ప్రథమ స్థానం వుందని ఆయన అన్నారు.

బెంగుళూరులో ప్రభుత్వ యాజమాన్యం క్రింద తయారు చేయబడుతున్న హిందుస్థాన్ యంత్ర సముదాయం ప్రత్యేకంగా యీ ప్రదర్శనలో పాల్గొనబోతున్నదనికూడా ఆయన అన్నారు.

ఈ ప్రదర్శనలో భారతదేశం, భారత యంత్రాలాయ, రసాయనక, ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులను, ఎరువులు, తోళ్ళు, సిల్క్, సింథటిక్స్, జనపనార వస్త్రాలు ప్లాస్టిక్ వస్తువులు వుంచుతుంది. ఈ ప్రదర్శనలో అనేక భారత రసాయనికసంస్థలు పాల్గొంటున్నాయి.

ఈ ప్రదర్శనలో పశ్చిమ జర్మనీ ఇతర పశ్చిమ దేశాలుగూడా పాల్గొంటున్నాయి.

ఈ ప్రదర్శన సమయంలో 200 రాష్ట్ర విజ్ఞాన సమావేశాలు జరుగుతాయని యిక్కడ ప్రత్యేక ప్రసంగాలుకూడా ఏర్పాటు చేయబడాయని ఆయన అన్నారు.

కేంద్రమంత్రి సమావేశాలకు తదితరులను తమ ప్రభుత్వం ఆహ్వానించిందని ఆయన అన్నారు.

శ్రీయమునా త్రిపాఠికి జైలు శిక్ష విధించాలి

యు. పి. విద్యా పరిషత్ తీర్మానం

లక్నో, ఫిబ్రవరి 6

లక్నో నగరంలోవున్న మాంటిస్సోరీ పాఠశాల మేనేజర్ శ్రీ జగదీశ్ గాంధీకి సహకరిస్తున్న శ్రీయమునా ప్రసాద్ త్రిపాఠిని తన అదేశాలు సంపజేసినందుకు లక్నో జిల్లా జైలులో వుండవలసిందిగా ఉత్తర ప్రదేశ్ విద్యా పరిషత్ నేడు నిర్ణయించింది.

విద్యా పరిషత్ హుకుంలను రంగనిరంగా ఎవరించినందుకు శిక్షగా శ్రీ త్రిపాఠిని జైలులో వుండవలసిందిగా పరిషత్ ఒక తీర్మానం చేసింది.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ దేవేంద్ర ప్రతాప్‌సింగ్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు

దొంగతనం హెచ్చరిక

నూతన సాధనం కనిపెట్టిన విజయవాడ యువకునకు కేంద్ర ప్రభుత్వ ఐహుమతి

విజయవాడ, ఫిబ్రవరి 6

కేంద్ర ప్రభుత్వ పరిశోధనా ప్రోత్సాహక సంస్థవారు విజయవాడకు చెందిన యువకుడు శ్రీ యు. వి. భానుదేవరావు తయారు చేసిన "బర్గరీ అలారం"కు (దొంగలాంప్ బెల్) రు 200 ల బహుమతి ఇచ్చారు. ఈ విషయాన్ని సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ శ్రీ కె.జి. కార్ విన్న శ్రీ భానుదేవరావుకు తెలియజేశారు.

ఈ పరికరం రూపొందించుటకుగాను ఆయనకు కేంద్ర ప్రభుత్వం రు 300 ల ఇచ్చింది. కేంద్రప్రభుత్వమే దానిని పేటెంటు చేయించినది. ఈ అలారం చేర్చి ఇంకా మరిన్ని కార్యాలయాలకి ఉపయోగకరంగా యుండింది.

ఇదివరలో శ్రీ భానుదేవరావుగారికి, హైదరాబాద్‌లోని అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో "ఎడ్డుబండి బ్రేకు" కనిపెట్టినందుకు బహుమతి ప్రశంసా పత్రం కనిపెట్టినందుకు బహుమతి లభించాయి.

పాక్ సేనాధిపతిచే అమృతసర్ సందర్శన

అమృతసర్, ఫిబ్రవరి 5

పాకిస్తాన్ సేనాధిపతి లెఫ్టినెంట్ జనరల్ శ్రీ కియూర్‌ఖాన్ ఇతర పాకిస్తాన్ సైనికోద్యోగులతోనూ, పశ్చిమ రంగ సైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ శ్రీ హరబక్సింగ్‌తోనూ కలిసి అమృతసర్ వ్యర్థ దేవాలయాన్నీ, జలియన్‌వాలాబాగ్‌నూ దర్శించారు.

నూరేళ్ళనాటి పాకిస్తాన్ సేనానాయకులకు వరోపాలు (మర్యాదవస్త్రాలు) ఇచ్చి గౌరవించారు.

వంక్ పరేంగ్ ప్రస్తుత నివాసం అకాల్ అకాడమీకి నాయకుడు అయినప్పటికీ 20 నిముషాలు ఇష్టాగోష్ఠి జరిపారు.

స్వర్ణ దేవాలయ ద్వారంలోవున్న విజిటర్స్ బుక్‌లో పాకిస్తాన్ సేనాధిపతి వంతకం పెట్టారు.

తాష్కంట్ ప్రకటన దేశానికి లాభకారి

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుని మెచ్చుకోలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

భారత పాకిస్థాన్ తగవులన్నింటి పరిష్కారానికి శాంతియుత ప్రకటన ఒక మంచి ప్రయత్నమని పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ నూర్ ఎల్ అమీన్ నేడు అన్నారు.

అమీన్ నేడు ఢాకాలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రెండు దేశాల ప్రజలూ సుఖపడేందుకే ప్రకటన ఒక మైలురాయి అన్నారు.

తాష్కంట్ ప్రకటన దేశ ప్రయోజనాల కనుయోగకరమైనదిగా తమ పార్టీ భావిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రవాసాంధ్ర నాటక కళాపరిషత్ పోటీల ఫలితాలు

ఉత్తమ ప్రదర్శనగా 'మరో మొహంజదారో'

అరకవూర్, ఫిబ్రవరి 6

ప్రవాసాంధ్ర నాటకకళాపరిషత్ అష్టమ నాటకోత్సవాలు జరపూర్ రవీంద్ర ఇన్‌స్టిట్యూట్ హాలులో ఇటీవల మూడురోజుల పాటు జరిగాయి.

మూడురోజులూ ఆహూతులకు అలరించిన ఈ నాటకోత్సవాల్లో స్థానిక సమాజాల్తో పాటు, కలకత్తా, షాలిమార్, సంగ్రామగిరి, అడ్రా-బెహిరిపూర్, బిలాయ్, విజయనగరం, విశాఖపట్టణం, హైదరాబాద్ మున్నగు సుదూర ప్రాంతాలనుంచి కూడా నాట్యమాడ నాటక సమాజాలవారు పాల్గొన్నారు.

పోటీలకు శ్రీయుతులు ఆర్. ఎస్. తలం, జి. వి. శ్రీరామమూర్తి, జి. యస్. కాసేల్ గారలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

సమితి అధ్యక్షులు శ్రీ వేదాంతం సుబ్రహ్మణ్యంగారు బహుమతి ప్రదానం చేసారు.

నాటకాలలో ఉత్తమప్రదర్శనగా విశాఖపట్నం నావూరీ పౌండేషన్స్ వారి మరోమొహంజదారో, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా హైదరాబాద్ కళావేదివారి 'ఆగాదేవ' ఎన్నికైనవి. ఉత్తమ నటులుగా మరో మొహంజదారోలో పశుపతి మన్యు పాత్రధారి శ్రీ జగన్నాథరావు, ఉత్తమ నటిగా 'ఆగాదేవ'లో ఆగాదేపాత్రధారిణి శ్రీమతి మీనాక్షమ్మకు ఉత్తమ హాస్యనటుడుగా రాగి రాగిణిలో పరిపాత్రధారి శ్రీ కె. వి. వి. సోమయాజులు ఉత్తమ సహాయ నటుడుగా విజయవాడలో మునుమూర్ పాత్రధారి శ్రీ వై. రామచంద్రరావు ఎన్నుకోబడ్డారు. ఉత్తమ రంగాలంకరణకు ఆంధ్రారాణి నదికి ఎన్నికైనది.

నాటికలలో ఉత్తమ ప్రదర్శన యాన కళా మండలి విశాఖ వారి 'వెంకన్న కావుడు' ద్వితీయ ఉత్తమ ప్రదర్శన ఆంధ్రాయంగ్ మన్స్ క్లబ్ పాలమూర్ వారి బలి ఎన్నికయ్యాయి.

ఉత్తమనటులుగా బాబు 'భయంలో రంగారావు పాత్రధారి శ్రీ రాంబాబు, ఉత్తమ హాస్యనటుడుగా 'బలి'లో పరాంకుశం పాత్రధారి శ్రీ ఎమ్. కొండలరావు, పరోపకారులుగా 'బలి'లో జగన్నాథరావు పాత్రధారి శ్రీ డి. ప్రేమకుమార్ ఎన్నికయ్యారు.

ఈ శ్రేష్ఠులకు ప్రత్యేక బహుమతులు లభించాయి. నాటకములు మరో మొహంజదారో లో కోటేశ్వరయ్య (శ్రీ జగన్, సత్య నారాయణ : శ్రీ ఎల్. రామచంద్రరావు, విజయకుమారులో విశాల, శ్రీమతి ఎస్. ఆర్. సరోజ నాటికలు : బిలాయ్‌నాని వెంకన్న కావుడులో వెంకన్న-శ్రీ కె. వీరాచారి, వెంకటేశ్వర్లు శ్రీ ఏ. లక్ష్మీనరసింహశాస్త్రి, బ్రహ్మదాదులో మునీంద్రం-శ్రీ కె. ప్రభాకరరావు, మనిషిలో గాంధీ-శ్రీ ఆనందరావు, టాటానారి వెంకన్న కావుడులో ప్రకాశం - శ్రీ వి. కమ్మనాయుడు, హరిశ్చంద్ర ప్రత్యేక పోటీలో శ్రీ బైరాగి, శ్రీ ఎస్. రమణరావు నారదుడు ప్రథమ, ద్వితీయ బహుమతులందు నున్నారు.

కార్యదర్శి శ్రీ ఏ. అప్పారావుగారు వందన సమర్పణగావించారు. జనగణమనతో సమాప్తి.

దేశంలో మంచి ప్రభుత్వం ఏర్పడడానికి పిలుపు: మంత్రుల్ని, గవర్నర్లను నియమించడంలో కొత్త అంశం ప్రవేశపెట్టే అధికార రాజ్యాంగ సవరణ బిల్లు ఈసారి పార్లమెంటు ముందుకు రానున్నది.

రెండేళ్ళలో దేశమంతటికీ ట్రంక్ డైలింగ్ సౌకర్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

రెండేళ్ళలో దేశమంతటికీ ట్రంక్ డైలింగ్ సౌకర్యం ఏర్పాటుకుంటవని, పి. అండ్. టి బోర్డువైస్ ఛైర్మన్ శ్రీ యల్. పి. జైన్ నేడిక్కడ చెప్పారు.

ఢిల్లీ-మదాబేదమర్య ట్రంక్ డైలింగ్ సౌకర్యం ప్రారంభోత్సవంచేస్తూ దేశమంతటికీ ట్రంక్ డైలింగ్ ఏర్పాటుకుంటే, మధుర, కేరళ తిరువనంతపురం నుండి కాశ్మీర్‌లోని ఏ వ్యక్తితోనయినా, ఫోన్ వినియోగదారు తనంతటతాను డైల్‌చేసి మాట్లాడుకోవచ్చునని తెలిపారు.

ముందు వివిధ ప్రాంతాలలోని ప్రధాన నగరాలమధ్య ఈ పద్ధతి ప్రవేశపెడతామని చెప్పారు.

గీస్‌లో భూకంపం

వేయి గృహాలు ధ్వంసం

ఏథెన్స్, ఫిబ్రవరి 5

గ్రీస్‌లో నేడు భూకంపం సంభవించి 10 గ్రామాలు పేలమట్టమయ్యాయి. సుమారు 1000 ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఒక మహిళ మరణించినదని, పలువురు గాయపడ్డారని తొలివార్తలు తెలుపుతున్నాయి.

ప్రమాద స్థలానికి రాజు కాన్‌స్టాన్‌టైన్ హెలికాప్టరులో అయిదేసి వెళ్ళారు.

నాలు గ్రామాల్లోఒక్క ఇటుకైనా ధ్వంసం కాకుండా మిగిలిలేదు అధికారులు చెప్పారు.

ఈ దుర్ఘటనకు గురయిన గ్రామాలు ఎర్తనాయీ ప్రాంతంలో వున్నాయి.

క మ్యూనిస్టు పార్టీ నిధి :

మే డే నాటికి గుంటూరుజిల్లాలో రు 60 వేల వసూలుకు నిర్ణయం

జీవితావసర వస్తువుల ధరలపై ఆందోళనకు, తాలూకాల్లోనూ పట్టణాల్లోనూ అఖిలపక్ష సదస్సులు జరపటానికి సన్నాహం

గుంటూరు ఫిబ్రవరి 5

వచ్చే మే దినోత్సవం నాటికి జిల్లాలో రు. 60 వేల నిధిని వసూలు చేయాలని గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీలలో శ్రీ గొరిపూడి శేషగిరి అధ్యక్షతన జరిగింది.

